




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 1, జూన్, 2025

# నూతన జిఎం కార్యాలయం, వర్క్ షాప్‌లను ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి

- థర్మల్, సోలార్, ఫ్లోటింగ్ విద్యుత్ ఉత్పత్తిలో సింగరేణికి స్పెషల్ మార్క్
- ఎండి ఎన్.బలరామ్
- రూ 7.66 కోట్ల వ్యయంతో నిర్మించిన ఏరియా వర్క్ షాప్

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) : సింగరేణి కొత్తగూడెం ఏరియా 3ఇంక్లైన్ లో నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యలయం, ఏరియా వర్క్ షాప్ లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ శనివారం ప్రారంబించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తెలంగాణ రాష్ట్రానికి తల మానికం అని ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న కార్మికులకు అభినందనలు తెలిపారు. గోదావరి పరి వాహక ప్రాంతంలో ఉన్న బొగ్గు గనుల బ్లాకులను ఇతర సంస్థలకు వెళ్లకుండా సింగరేణికి ఆ బ్లాకులు వచ్చేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. 2వ పేజీలో...



## పద్ధతి మార్చుకోకుంటే స్కానింగ్ సెంటర్‌ను సీజ్ చేస్తాం : డి ఎం హెచ్ ఓ

నోటీసులు అందజేసి వివరణ ఇవ్వాలని కోరిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

సూర్య ఎఫెక్ట్


అంతా మా ఇష్టం .... మేం చెప్పిందే కరెక్ట్....

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : ఈ నెల 19 వ తేదీన ఆల్ఫా స్కానింగ్ సెంటర్ కు గర్భిణీ దమ్మపేట కు చెందిన ఆరు నెలల గర్భిణీ నందూరి అనూష రాగా స్కానింగ్ నిర్వహించిన రేడియాలజీ డాక్టర్ బి రాకేష్ రిపోర్టులను తారుమారు చేసి నందూరి అనూష కు తొమ్మిది నెలల గర్భిణీ అయినా జ్యోతి రిపోర్టర్లు ను అనూష కు ఇవ్వ గా అదే విదంగా ప్రైవేట్ ఆస్పత్రి వైద్యురాలు మందులు ఇవ్వగా గర్భిణీ అనూష అస్వస్థత గురి గా స్కానింగ్ సెంటర్ వద్ద అనూష బంధువులు ఆందోళనకు దిగి డిప్యూటీ డిఎంహెచ్వో కు ఫిర్యాదు చేయగా శనివారం ఆయన విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా రేడియాలజీ సెంటర్ ను పరిశీలించి రేడియాలజీ డాక్టర్ బి రాకేష్ ను వివరాలు అడిగి, పేషెంట్ పూర్తి పేరు అడ్రస్ సెల్ నెంబర్ నమోదు చేయకుండా రిపోర్టులు ఎలా ఇస్తున్నారని, రిపోర్టుపై ప్రిఫర్ చేసిన డాక్టర్ పేరు మెన్షన్ చేయకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని, 2వ పేజీలో...



## డెంగ్యూ నివారణపై ఖమ్మం మున్సిపల్ కమిషనర్ సమీక్ష

2లో



## గురుకుల పాఠశాల ఆవరణలో శ్రమదానం చేసిన మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం

మొక్క నాటిన మీనాక్షి నటరాజన్

2వ పేజీలో...



2లో

## పదవీ విరమణ పొందిన అధికారులు స్ఫూర్తితో ముందుకు సాగాలి

పోలీసు అధికారులను సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

## ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్) : మండల పరిధిలోని రావినూతల గ్రామంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ పొదిలి వెంకన్న శనివారం తెలిపారు. రావినూతల గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు విశ్వసినీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నామని పట్టుబడిన వారి నుంచి రూ. 3,100 ల నగదు, పేకముక్కలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో ఎక్కడైనా పేకాట స్థావరాలు కొనసాగితే తమకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

# పద్ధతి మార్చుకోకుంటే స్కానింగ్ సెంటర్‌ను సీజ్ చేస్తాం : డి ఎం హెచ్ ఓ

మొదటి పేజీ తరువాయి

కనీస వివరాలు లేకుండా త్వరగా రిపోర్టు తయారు చేయడం సరికాదని వెంటనే సాఫ్ట్వేర్ ని చేంజ్ చేసి పేషెంట్ పూర్తి వివరాలు అడ్రస్ సెల్ నెంబర్ ట్రిఫర్ చేసిన డాక్టర్ పేరు నమోదు అయ్యేలాగా రిపోర్టును తయారు చేయాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని. స్కానింగ్ సెంటర్లో ధరల పట్టిక లేకపోవటం పై ఆయన మండిపడ్డారు. తక్షణమే ధరల పట్టిక ఏర్పాటు చేయాలని స్కానింగ్ కు వచ్చిన పేషంట్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని మీ పద్ధతి మార్చుకోకుంటే స్కానింగ్ సెంటర్లో సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. స్కానింగ్ రిపోర్టులను పరిశీలించి వివరణ అడిగి తెలుసుకుని స్కానింగ్ రిపోర్టులను వెంట తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ తలారి సీతారాం మీడియా తో మాట్లాడుతూ, ప్రైవేట్ ఆస్పత్రి స్కానింగ్ సెంటర్ ను సందర్శించి వారి వద్ద నుంచి వివరాలు అడిగి తెలుసుకుని స్కానింగ్ సెంటర్ లో రిపోర్టులను పరిశీలించడం జరిగిందని రెండు రోజుల్లో రిపోర్టులు ఇచ్చే ప్రక్రియను పూర్తిగా మార్చుకోవాలని ఆదేశాలు జారీ చేశామని, ఆస్పత్రి నిర్వాహకులకు స్కానింగ్ సెంటర్ డాక్టర్ కి నోటీసులు అందజేశామని పూర్తి నివేదిక జిల్లా అధికారులకు అందజేస్తామని తెలిపారు.

## కేటీపీఎస్ కాంప్లెక్స్ బూడిద రవాణా గిరిజను లకే ఇవ్వాలి

### యువతరం పార్టీ జిల్లా నాయకులు అజ్మీరా నరేష్ నాయక్



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) :** కేటీపీఎస్ కాంప్లెక్స్ బూడిద రవాణా తెలంగాణ హై కోర్ట్ తీర్పు ప్రకారం కేవలం గిరిజనులకే ఇవ్వాలని లేకపోతే యువతరం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని యువతరం పార్టీ జిల్లా నాయకులు అజ్మీరా నరేష్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం పాల్వంచ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో నరేష్ నాయక్ మాట్లాడుతూ కేటీపీఎస్ యాజమాన్యం మరియు టీజీ జెంకో యాజమాన్యం ఈ సూచన లని అమలు చేయాలని కోరారు. షెడ్యూల్ ప్రాంతం లో నిర్మించిన కేటీపీఎస్ కాంప్లెక్స్ పాండ్ కాలుష్య ప్రభావిత గ్రామాల గిరిజన సొసైటీ లకి బూడిద రవాణా పర్మిషన్ ఇవ్వాలి అని గౌరవ తెలంగాణ హై కోర్ట్ తీర్పు ఇచ్చినదని ఆ తీర్పు ప్రకారం కరకవాగు, సూరారం, పునుకుల, పుల్లాయిగూడెం నాలుగు గ్రామాలకి చెందిన గిరిజన సొసైటీ లకి మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని యువతరం పార్టీ భద్రాద్రి జిల్లా నాయకుడు అజ్మీరా నరేష్ నాయక్ డిమాండ్ చేసారు. గౌరవ తెలంగాణ హై కోర్ట్ తీర్పు ప్రకారం కేటీపీఎస్ కాంప్లెక్స్ బూడిద రవాణా కరకవాగు, సూరారం, పునుకుల, పుల్లాయిగూడెం గ్రామాల గిరిజన సొసైటీ లకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన, పొల్యూషన్ ఎఫెక్ట్ గ్రామాల పిటిషనర్ లకి ఎక్స్టెన్షన్ ఆర్డర్ ఇవ్వమని చెప్పిన కోర్ట్ ఆర్డర్ ని వెంటనే అమలు చేయాలి. గ్రీన్ ఫీల్డ్ హై వే వారికి ఇచ్చిన ఆర్డర్ ని వెంటనే ఆపాలన్నారు. షెడ్యూల్ ప్రాంతం లో నిర్మించిన కేటీపీఎస్ కాంప్లెక్స్ లో అన్నీ రకాల సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ పనులు కేవలం గిరిజన ఏజెన్సీల వారికే ఇవ్వాలి. కేటీపీఎస్ యాజమాన్యం ప్రతి సంవత్సరం ఇస్తున్న సి.ఎస్.ఆర్. నిధులు కేవలం పొల్యూషన్ గ్రామాలలో మాత్రమే ఖర్చు చేయాలి వేరే ప్రాంతం లో ఖర్చు చేయకుడదు. కేటీపీఎస్ పొల్యూషన్ గ్రామాల పరిధిలో లో ప్రతి నెల ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. కేటీపీస్ కాంప్లెక్స్ పొల్యూషన్ గ్రామాలని కేటీపీఎస్ యాజమాన్యం దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని, కేటీపీఎస్ పొల్యూషన్ గ్రామాల లో 24గంటల ఉచిత మంచి నీటి సరఫరా 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. కేటీపీఎస్ పొల్యూషన్ గ్రామాల పేద పిల్ల లకి ఉచిత నాణ్యమైన విద్య అందించడానికి నూతన విద్యాలయాలు ఏర్పాటు చేయాలి. ఈ డిమాండ్ లని పరిశీలించి అమలు చేయాలనీ లేని పక్షంలో యువతరం పార్టీ తరుపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధారావత్ రాణిక్ ,బలగం సురేష్, కలింధర్, చంటి, కళ్యాణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిఎం కార్యాలయం,వర్క్ షాప్‌లను ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి



అనంతరం డైరక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ ఈ రోజు ఎంతో ఆనందకరమైన రోజు అని సింగరేణి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు, సహాయ సహకారాలు, ప్రోత్సాహం ఉంటుందన్న భరోసా నింపేందుకు ఈ రోజు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి సింగరేణీయులందరి తరుపున కృతజ్ఞతలు తెలుపుతూన్నానన్నారు. సింగరేణి సంస్థ తెలంగాణలో కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందని, సంస్థ ఉత్పత్తి చేసి సరఫరా చేస్తున్న బొగ్గుతో దేశంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలతో పాటు సిమెంట్, స్పాంజ్ ఐరన్, హెవీ వాటర్ ప్లాంట్, సిరామిక్స్, ఫార్మా తదితర 2 వేల కంపెనీల మనుగడ కోసం అక్కడ పనిచేస్తున్న లక్షలాది మంది ఉపాధికి బాటలు వేస్తోందన్నారు. సింగరేణి అంటే బొగ్గు ఉత్పత్తి చేసే కంపెనీగా చాలా ఏళ్లుగా గుర్తింపు ఉంది కానీ సంస్థ చేపట్టిన వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి కాలరీస్ అంటే థర్మల్ విద్యుత్ రంగంలోనూ, సోలార్ విద్యుత్, ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోనూ తనదైన మార్కును చాటుతోందన్నారు. దేశంలోని బొగ్గు సంస్థల్లో థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి రంగంలోకి అడుగు పెట్టిన తొలి బొగ్గు కంపెనీగా గుర్తింపు పొందిందని రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి థర్మల్ ప్రాజెక్టు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని ఆయన అన్నారు. 3ఇంక్లైన్ లో నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యలయం, ఏరియా వర్క్ షాప్ లకు దాదాపుగా రూ 7.66 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎంఎల్ఏ కూనవేని సాంబ శివ రావు, వైరా ఎంఎల్ఏ రాందాస్ మాలోత్, కొప్పుల రాజు, ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి నేషనల్ కోర్డినేటర్, భద్రాద్రి జిల్లా ఎస్‌పి బి. రోహిత్ రాజు, డైరక్టర్(ఈ,ఎం) డి.సత్యానారాయణ రావు, డైరక్టర్(ఆపరేషన్ ) ఎల్.వి. సూర్యనారాయణ, డైరక్టర్(పా),(పిపి) కొప్పుల వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం ఏఐటియూసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టియూసి జనరల్ సెక్రెటరీ బి.జనక్ ప్రసాద్, సిఎంఒఏఐ వైస్ ప్రెసిడెంట్ పి. రాజీవ్ కుమార్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెమ్ రాజు, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున రావు, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, అధికారులు, పోలీస్ సిబ్బంధి, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన అధికారుల స్ఫూర్తితో ముందుకు సాగాలి



**కొత్తగూడెం క్రైమ్, సూర్య మేజర్ న్యూస్ :** పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల స్ఫూర్తితో నూతనంగా ఎంపికైన పోలీసులు ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. హేమచంద్రాపురం లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పదవీ విరమణ పొందిన ఆరుగురు పోలీసు అధికారులను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సుమారు 40 ఏళ్ల పాటు పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఆరుగురు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సెల్వ రాజు, కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న మస్తాన్ రావు, అశ్వారావుపేట పేట పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వర్లు, కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఎస్తేరు రాణి, బూర్గంపాడు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న నారాయణరావు, చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న మధుసూదన్ రావులు పదవీవిరమణ పొందారు. పదవి విరమణ పొందిన ఈ ఆరుగురు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో పాటు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ఆవరణలో శ్రమదానం చేసిన మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)** మండలంలోని కిన్నెరసాని వద్ద గల గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం శ్రమదానం చేశారు. ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తను ఎత్తివేసి శుభ్రం చేశారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మహబూబా బాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణపై ఖమ్మం మున్సిపల్ కమిషనర్ సమీక్ష

**సూర్య ప్రతినిధి, ఖమ్మం :** ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాల యంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య డెంగ్యూ వ్యాధిపై సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులతో నిర్వహించిన ఈ సమావేశంలో వర్షాకాలం ప్రారంభంకావడం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు, గత సంవత్సరాల అనుభవాలు ప్రస్తుత ఏడాదిలో అమలు చేయాల్సిన ప్రణాళికలపై చర్చించారు. గత సంవత్సరం ఖమ్మం మున్సిపల్ పరిధిలో మొత్తం 69 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ముందస్తు అవగాహన కార్యక్రమాలు, ప్రజలలో చైతన్యం కలిగించడం, హాట్‌స్పాట్‌గా గుర్తించిన ప్రాంతాలలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం వంటి వివిధ చర్యల ఫలితంగా గత సంవత్సరం కేసుల సంఖ్య ఒక ముందు సంవత్సరంతో పోల్చితే గణనీయంగా తగ్గినట్లు అధికారులు తెలిపారు. ఈ సంవత్సరంలో కూడా గత అనుభవాల ఆధారంగా మరింత మెరుగైన చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు.ముఖ్యంగా: గత సంవత్సరం కేసులు నమోదైన డివిజన్లను “హాట్‌స్పాట్లు”గా గుర్తించి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. ఆయా ప్రాంతాలలో సకాలంలో క్రిమిసంహారక పిచికారి, ఫాగింగ్, బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ ఉపయోగించడం ఇలాంటివి నిర్వహించాలి. డి-వాటరింగ్, యాంటీ లార్వా చర్యలు తీసుకోవాలి. ఇంటింటికీ వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను డెంగ్యూ పై అప్రమత్తం చేయాలి. డ్రైనేజీలను శుభ్రపరచడం, నీరు నిల్వ లేకుండా చూడడం వంటి పర్యావరణ శుభ్రత చర్యలు చేపట్టాలి. డెంగ్యూ నివారణ కేవలం ఆరోగ్యశాఖ బాధ్యతే కాక, ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. ప్రజల్లో అవగాహన పెంచుతూ, ప్రతిచోటా పారిశుద్ధ్యం కల్పించగలిగితే డెంగ్యూ వ్యాప్తిని అడ్డుకోవచ్చు.” అంతేకాకుండా, గత ఏడాది అనుభవాలను దృష్టిలో పెట్టుకుని తక్షణం కార్యాచరణ ప్రణాళిక రూపొందించి తనకు సమర్పించాలంటూ సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

# 14 ఎంఎ టైప్ నివాస గృహ సముదాయాన్ని ప్రారంభించిన సింగరేణి ఎండి





జీఎం స్థాయి అధికారుల కోసం నూతనంగా నిర్మించిన భవనాలు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) :** కొత్తగూడెం కార్పొరేట్ బంగ్లోస్ లో జీఎం స్థాయి అధికారుల కోసం నూతనంగా నిర్మించిన 14 ఎంఏ టైప్ నివాస గృహ సముదాయాన్ని శనివారము సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్ పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేట్ బంగ్లోస్ నందు నూతనముగా జీఎం స్థాయి అధికారుల కోసం నూతనంగా నిర్మించిన 14 ఎంఏ టైప్ నివాస సముదాయాలను ప్రారంభించుకోవటం చాలా సంతోషం అని, ఇదే విధముగా కార్పొరేట్ పరిధిలోని రైటర్ బస్తీ, బర్మాక్యాంప్ లో 57 ఎంఏ అపార్ట్మెంట్ టైప్, 96 ఎంబి టైప్, 42 ఎండి అపార్ట్మెంట్ టైప్ క్వార్టర్లు నిర్మాణ దశలో ఉన్నాయని, వాటిని కూడా త్వరలో ప్రారంభించుకుంటామని ఆయన తెలిపారు. నివాస సముదాయాల ప్రారంభోత్సవ కార్యక్రమం లో భాగముగా పర్యావరణ పరిరక్షణలో భాగముగా బంగ్లోస్ ప్రాంగణం లో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్(ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి,పి), పా కే.వెంకటేశ్వర్లు, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎస్.వెంకటా చారి, కార్పొరేట్ పరిధిలోని అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, సివిల్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 33 కేవీ నూతన లైన్‌ను ప్రారంభించిన జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్ గంగారం 132 కేవీ సబ్ స్టేషన్ నుండి నాచారం 33/11కేవీ సబ్ స్టేషన్ వరకు నూతన లైన్ ను శనివారం ప్రారంభించారు. ఇప్పటి వరకు నాచారం 33కేవీ లైన్ పై నాచారం, నాగుపల్లి, గండుగులపల్లి సబ్ స్టేషన్ లు ఉండేవి. ఈ నూతన లైన్ అందుబాటులోకి రావడం వలన నాచారం 33కేవీ లైన్ పై నాచారం సబ్ స్టేషన్, నూతన నాగుపల్లి 33కేవీ లైన్ పై నాగుపల్లి, గండుగులపల్లి సబ్ స్టేషన్ లు ఉంటాయని, అలాగే ఈ సబ్ స్టేషన్ లకు ప్రత్యామ్నాయ పవర్ సప్లై అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్స్ట్రక్షన్ %౦% ఆపరేషన్ డివిజనల్ ఇంజనీర్ నందయ్య, ఏ.డి.ఈ వెంకట రత్నం, కన్స్ట్రక్షన్ ఏ.డి.ఈ యాసిన్, కన్స్ట్రక్షన్ ఏ.ఈ రాజేష్, ఏ.ఈ రమేష్ బాబు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# మంత్రి తుమ్మలను మర్యాద పూర్వకంగా కలిసిన తహసిల్దార్ భగవాన్ రెడ్డి..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – ఇటీవల మండల తహసిల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన భగవాన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగులపల్లి లోని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ భగవాన్ రెడ్డి మంత్రి తుమ్మలకు పుష్పగుచ్చాన్ని అందజేసి ఆయన అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భగవాన్ రెడ్డి తో పాటు ఆర్ ఐ వీరస్వామి ఉన్నారు.

# పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** – కో–ఆపరేటివ్ సొసైటీ లో సీఈఓ గా పనిచేస్తున్న నాగేశ్వరరావు పదవి విరమణ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని పదవీ విరమణ పొందుతున్న నాగేశ్వరావును శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ చైర్మన్ వెల్ఫిన రాఘవరావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం

## టీఎస్ యుటిఎఫ్

### ప్రచార జాత నిర్వహించిన యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రవి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను, విద్యను కాపాడు కోవాలని ఎన్ రోల్ మెంట్ ప్రచార జాతను నిర్వహించారు.ప్రధాన రహదారి వెంట ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దయనీయంగా మారిందని పేర్కొన్నారు.గత పదేళ్లలో ప్రభుత్వాలు అవలంబించిన నిర్లక్ష్య వైఖరితో ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు.పాఠశాలల్లో విద్యార్థుల నమోదు,మౌలిక వసతులు కల్పించక పోవడం,ఉపాధ్యాయులను నియమించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందన్నారు.దీంతో ప్రైవేటు పాఠశాలల ఆకర్షణలకు ప్రజలు లోనై వారి పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారని తెలిపారు.ప్రైవేటు పాఠశాలలో ఒత్తిడికి విద్యార్థులు మానసిక వేదన చెందుతున్నారని,తద్వారా పిల్లలు అయోమయానికి గురవుతున్నారని పేర్కొన్నారు.నేడు ప్రభుత్వ పాఠశాలలు,విద్యను కాపాడుకునే బాధ్యతను టీఎస్ యుటిఎఫ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టి రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించడం జరిగిందని,పిల్లల తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత అనుభవం కలిగిన ఉపాధ్యాయులు విద్యా బోధనలు చేస్తారని, తద్వారా పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధనలు ఉంటాయని పేర్కొన్నారు.తమ పిల్లలను లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించడం మానుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.గత మూడు రోజుల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రచార జాతాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు.25న ప్రారంభమైన ఎన్రోల్మెంట్ ప్రచార జాతా రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తూ నేడు జూలూరుపాడు మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని ప్రచారం నిర్వహించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు చావ రవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు,ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వీరస్వామి, సభ్యులు నాగజ్యోతి, మంగీలాల్, వీరు, గురుమూర్తి, తిప్పర్తి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచిన జడల పద్మావతి

## ఉద్యోగ విరమణ సభలో హెచ్ఎం ఉమాశంకర్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) :** తన 41 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో ఎలాంటి రిమార్కు లకు తావివ్వకుండా ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా పూర్తిచేసుకుని పలువురికి ఆదర్శంగా నిలిచారని ఇల్లందు సుభాష్ నగర్ హై స్కూల్ హెడ్మాస్టర్ ఉమా శంకర్ అన్నారు. నిబద్ధత, నిజాయితీ, అంకిత భావం, జడల పద్మావతికి నిలువుటద్దమని వారన్నారు. ఉద్యోగం అన్న తర్వాత ప్రతి ఒక్కరికి విరమణ తప్పదని, ఉపాధ్యాయులుగా ఉన్నంతకాలం చేసిన మంచి పనులే తల్లిదండ్రులు, సమాజం గుర్తు పెట్టు కుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మావతి స్నేహితురాలు విమల ఇమ్మానియేల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించిన పద్మావతి విద్యార్థుల గుండెల్లో గూడుకట్టుకుపోయారని, తన పిల్ల కంటే పాఠశాలలోని విద్యార్థులను ఎక్కువగా ప్రేమించేదని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం సంపూర్ణ ఆరోగ్యంతో నూరేళ్లపాటు జీవించాలని పలువురు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, రాజేష్,సువర్ణ ప్రమీల సుబ్బారెడ్డి, రమాదేవి లతోపాటు పద్మావతి సోదరులు జడల వీరభద్రం, జడల వీరేశం, జడల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా శిఖర యంత్ర ప్రతిష్టా

## పూజల్లో పాల్గొన్న కొత్వాల



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** మండలం పరిధిలోని కొత్త సూరారం గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా జీవధ్వజ, శికర యంత్ర ప్రతిష్టా మహోత్సవ పూజలను నిర్వహించారు. ప్రముఖ పూజారి కందాల సింహాద్రి ఆనంద్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన పూజలు ప్రారంభించి చివరి రోజు శనివారం హోమములు, రత్నాన్యాసం, బీజాన్యాసము, యంత్రాన్యాసములు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారాముల శాంతి కళ్యాణం జరిపించారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా సుమారు 5000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు కొత్వాల ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాల నిర్వాహకులు మాజీ ఎంపీటీసీ భూక్య శంకర్, సొసైటీ డైరెక్టర్ భూక్య కిషన్, బానోత్ బీమా, గుగులోత్ రాందాస్, వాంకుడోత్ దేవా, మాలోత్ విజయ, భూక్య రవీందర్, కారం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వై వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలంలోని విత్తనాల దుకాణాలను,బేతంపూడి సహకార సొసైటీ ని జిల్లా వ్యవసాయ అధికారి వి .బాబురావు శనివారము తనిఖీ చేశారు. బేతంపూడి సొసైటీ లో యూరియా కొరత లేకుండా నిల్వలు ఉంచుకోవాలని తెలిపారు. విత్తనాల దుకాణాలలో స్టాక్ బోర్డు, నిలువలు, ప్రభుత్వం చే ఆమోదంపొందిన విత్తనాలు సరిగా ఉండాలని దుకాణాల యజమానులకు సూచించారు. కొనుగోలు చేసే ప్రతి రైతుకు రశీదు ఇవ్వాలని తెలిపారు. నిబంధనలు పాటించకపోతే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల

### బ్రోచార్ ఆవిష్కరణ



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) :** పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆజర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరగానున్నాయి. ఉత్సవాల బ్రోచర్ ను కళాపరిషత్ గారవ అధ్యక్షులు డా. బిక్కసాని సుధాకర్ రావు, అభ్యర్థులు మంతాష్ట8 రాజుగాడి, ప్రధాన కార్యదార్శి వేముల కొండలరావు తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. సుధాకర్ రాజుగాడ్ మాట్లా డుతూ తెలంగాణ బిడ్డలైన సిన్ని కవులు డా. దశరథి, డా. సి.నారాయణ రెడ్డి (సినారే) వ్రాసిన పాటలను ప్రతికంగా ఆలచేవా ఘంటసాల –ఎస్.పి బాలసుబ్రమణ్యం పాడిన పాటలను పేరెన్నికా గల కాళాకారులచే వినిపించబడతాయాన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రముఖపాత్ర వహించిన ఉద్యమకారులను ఈ సందర్భంగా సన్మానిస్తున్నామన్నారు. 2 వ తేదీ ప్రారంభ సభకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ కే.సుజాత జ్యోతి వెలిగిస్తారన్నారు. 2 వ తేదీ ఘంటసాల పాడిన పాటలు, 3 వ తేదీ ఎస్.పి.బాలసుబ్రమణ్యం పాడిన పాటలు ఏలూరు కాళాకారుల వాయిధ్య సహకారంలో సంగీత విభావరి జరుగతుందినారు. ఇంకా జానపద నృత్యాలు, తదితర కళాకారుల ప్రదర్శనలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాఖ్యత సరిసింహకుమార్, మంజూర్ ఖాన్, రిషీద్ ఆహ్మద్ తదితారిలలు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలా పాల్గొన్న మాజీ ఎంపీటీసీ సతీష్ కుమార్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన జల్లిక రాధాకృష్ణ స్వాతి కుమార్తె నిశ్చితార్థ వేడుకకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాకర్ల మాజీ ఎంపిటిసి పొన్నెకంటి సతీష్ కుమార్ హాజరయ్యారు.నిశ్చితార్థ వేడుకలో కాబోయే దంపతులు వర్షిత గోపాలకృష్ణ లకు సతీష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ జిడుగు రాఘవ,పాతర్లపాటి వెంకయ్య,చెరుకుమల్లి నవీన్ కుమార్, సోబ్బని లాలయ్య, కంచిపోగు రాజశేఖర్, కొక్కుల సూరయ్య,సోబ్బని శ్రీనివాసరావు, అన్నపురెడ్డి సాంబశివరావు, ఆదినారాయణ, అన్నపురెడ్డి నరేష్, గోపి, వంశీ, గురుమూర్తి, చల్ల సాంబ, వేణు, సోబ్బని వెంకటేశ్వర్లు, అన్నపురెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ పద్మకి పూల మొక్కలు అందజేసిన పరీక్షల నియంత్రణ అధికారి




**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం కళాశాల సుందరీకరణలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాల్వంచలో పరీక్షల నియంత్రణాధికారిగా పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ వేముల. కామేశ్వరరావు శనివారం శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. పద్మ, సిబ్బందికి పూల మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, సిబ్బంది వేముల. కామేశ్వరరావుకు అభినందనలు తెలిపారు.

## పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి .కందుల దినేష్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ ముత్యాలపాడు క్రాస్ రోడ్ గ్రామంలో శనివారం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ , పొగాకు కంపెనీలు ,వాటి ఉత్పత్తులు ,అమ్మకాల పెరుగుదలకు అందమైన రంగులతో కూడిన ప్యాకింగ్ లు తయారుచేసి, ప్రజల్ని ఆకర్షించే విధంగా మార్కెట్ లో అందుబాటులో ఉంచుతున్నాయని , పొగాకు ఉత్పత్తుల ప్యాకింగ్ వెనక ఉన్న కంపెనీల ఉద్దేశాల్ని ,ప్రజలకి తెలపడానికి పొగాకు – మెరిసే ఉత్పత్తులు, చీకటి ఉద్దేశాలుఅనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, పొగాకు వాడకానికి వ్యతిరేకంగా, విస్తృతంగా ప్రచారం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. బీడీ ,చుట్ట ,సిగరెట్, అంబర్, గుట్కా, ఖైని , జర్దాపాన్ మొదలైన పొగాకు ఉత్పత్తులను ,ఏ విధంగా తీసుకున్నా, ఊపిరితిత్తుల క్యాన్సర్ ,స్వర పేటిక క్యాన్సర్ ,నోటి క్యాన్సర్ ,ప్రేగుల క్యాన్సర్ ,కిడ్నీ, గర్భసంచి క్యాన్సర్ , వంటి రకరకాల క్యాన్సర్లతో పాటు బ్రెయిన్ స్ట్రోక్ , ఎముకలు బలహీనమవడం, నోరు తెరుచుకోక లేకపోవడం, నోటిలో మచ్చలు ,పుండ్లు ,రక్త నాళికల్లో పూడికలు రావడం ,రక్తం చిక్కబడడం, రక్తనాళాలు కుంచించుకపోవడం ,తద్వారా గుండెపోటు ,సంతానం కలగకపోవడం వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయని తెలిపారు. పొగాకు మహమ్మారికి బానిసలు అయిన వారికి, పొగాకు వాడకం వల్ల వచ్చే ప్రమాదాలను వివరించి ,పొగాకు ఉత్పత్తుల వాడకానికి దూరం చేసి ,ఆరోగ్యకరమైన జీవితం గడిపేటట్లు చేయాలని కోరారు.బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం ,బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయడం, చట్టరీత్యా నేరమని, వీటిని భారత ప్రభుత్వం ఎప్పుడో నిషేధించిందని, పొగాకు వాడుక రహిత భారత సమాజ స్థాపన కొరకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కంచర్ల వెంకటేష్ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగు బండి వెంకటేశ్వర్లు ,గుజ్జ విజయ, కౌసల్య సింగ్ ,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు అమూల్య, ఇంద్రజ, హారిక,శైలజ ,ధరణి ,ఏఎన్ఎంలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే నిలుపుదల చేయాలి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) :** రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ చేపట్టుటకు తీసుకొచ్చిన టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే నిలుపుదల చేయాలని టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులుజి. హరిలాల్ నాయక్ టేకులపల్లి లో శనివారము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ విద్యాశాఖ పాఠశాలల ప్రారంభానికి ముందే ఉపాధ్యాయులకు ,రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తాం అనే నమ్మకం కలిగించడం ద్వారా , బడిబాటలో విద్యార్థుల నమోదు పెంచాలని ,ఒకవైపు చెపుతూనే, మరొకవైపు విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసిన 1267/ ఎస్ ఈ ఆర్ –%×××%బి1/2024 ఉత్తర్వుల ప్రకారం, పాఠశాలల పున ప్రారంభానికి ముందే ,ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేయాలని ,అశాస్త్రీయంగా నిబంధనలు రూపొందించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఉత్తర్వులు పాఠశాలల మూసివేతకు దారితీస్తున్నాయని,వెంటనే ఉత్తర్వులను నిలుపుదల చేయాలని విద్యాశాఖను డిమాండ్ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రాథమిక పాఠశాలలో 10లోపు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ,60 లోపు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ,90లోపు విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండాలని నిబంధన పెట్టారన్నారు. ఇట్లాంటి అసంబద్ధమైన నిబంధన వల్ల ,తల్లిదండ్రులు ఏ నమ్మకంతో తమ పిల్లలను ప్రాథమిక పాఠశాలలో నమోదు చేస్తారో, ప్రభుత్వమే ఆలోచన చేయాలన్నారు. ఇట్లాంటి నిబంధనల వల్ల ప్రాథమిక పాఠశాలలు మూసివేతకు లోనవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నమోదైన విద్యార్థుల సంఖ్యతో పాఠశాలల ప్రారంభంలోపే సర్దుబాటు చేయడం వల్ల పాఠశాలలకు నష్టం జరుగు తుందన్నారు. బడిబాట అనంతరం జూన్ 30వ తేదీ నాటికి నమోదైన విద్యార్థుల సంఖ్యతో సర్దుబాటు చేసేలా ఉత్తర్వులు సరిచేయాలని,ప్రాథమిక పాఠశాలలో కనీసం 20 లోపు పిల్లలకు ఇద్దరు ఉపాధ్యాయులు,40లోపు పిల్లల వరకు ముగ్గురు ఉపాధ్యా యులు, 60మంది పిల్లల వరకు నలుగురు ఉపాధ్యాయులు, 60 మంది పైగా ఉన్న పాఠశాలలకు ఐదుగురు ఉపాధ్యాయులు ఉండేలా ఉత్తర్వులు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు బాధ్యతగా బడిబాటను విజయవంతం చేసేలా టీపీటీఎఫ్ సహకరిస్తుందని, ప్రత్యేక్షంగా పాల్గొంటుందని తెలిపారు.

## పొగాకు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత




**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాను ప్రకారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, కోర్ట్ డ్యూటీ పోలీసు వారి చేత మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.సరిత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ పొగాకు వాడడంతో రోగాల బారిన పడుతున్నారని, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. యువత పొగాకు ఉత్పత్తులు వినియోగించకుండా చూడాలని ఈ విషయంలో తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి అలవాట్లను గమనించాలన్నారు. పొగాకు, సిగరెట్, ఆల్కహాల్ వినియోగం వలన గుండె జబ్బులు, నోటి క్యాన్సర్, లంగ్ క్యాన్సర్ వస్తుందని, మనిషి బలహీన పడిపోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాజమల్లు, పీ.పీ పీవీడీ లక్ష్మి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు, ఏ.వో జె. కిరణ్ కుమార్, న్యాయశాఖ ఉద్యోగులు, కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు



# ధ్యానంతో ఆరోగ్యవంతమైన జీవితం

## - అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

మందుల కంటే ధ్యానం చాలా శక్తి వంతమైనదని ధ్యానంతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని పెనుబల్లి ప్రధాన వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. పెనుబల్లి మండలంలో పెనుబల్లి ఆయుష్ విభాగం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలలో భాగంగా ఐదవ రోజు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని పేషెంట్లకు, నర్సులకు, ఆశ వర్కర్లకు, ప్రాణాయామ విశిష్టత గురించి, ధ్యానం గొప్పతనాన్ని గురించి, యోగా ఇన్స్ట్రక్టర్లు రామకృష్ణ, శిరీష వివరించారు. ప్రాణయమం నిత్య సాధన చేయడం వలన ప్రతి మనిషిలో రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు అని సూచించారు. సర్వ రోగాలని కంట్రోల్ చేసుకోవచ్చునని, నిత్యం ధ్యాన సాధన చేయడం వలన ప్రతి మనిషి తనలో ఉన్న బత్తిడిని జయించవచ్చునని అన్నారు. యోగతో నిత్యం ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని, ధ్యానమే సరళ మార్గమని యోగ మాస్టర్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమానికి ఆయుష్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హాస్పిటల్ సూప






రిండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, హాస్పిటల్ సిబ్బంది, ఫార్మసిస్ట్ అఖిలా, ఆయుర్వేద ఫార్మసిస్ట్ నారాయణమ్మ , చాంద్ భాషా పాల్గొన్నారు..

# రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన డీఎస్ఓ

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

మండల కేంద్రంలోని బోనకల్ గ్రామంలో ప్రభుత్వ రేషన్ షాపులను శనివారం పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి చందన్ కుమార్ స్థానిక తహసిల్దార్ ఎం రమాదేవి, సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి తనిఖీ చేశారు. ముందుగా రేషన్ దుకాణాల్లో బియ్యం స్టాకును పరిశీలించిన అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చందన్ కుమార్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని రేషన్ కార్డు లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం జూన్ 1 నుండి ఆహార భద్రత కార్డు లబ్ధిదారులకు ఒకే నెలలో మూడు నెలలు సరిపడే బియ్యాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. డీలర్లు బియ్యం పంపిణీ సక్రమంగా చేయాలన్నారు. డీలర్లు అవకతవ కలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరిం చారు. ఆహార భద్రతకార్డుదారులకు బియ్యం సక్రమంగా పంపిణీ చేయకపోతే డీలర్ల పై





చర్యలు తీసుకుంటామన్నారు. రేషన్ కార్డుదా రులు సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దవర్ నవీన్ కుమార్, డీలర్లు బంధం అచ్చయ్య, తోట లింగయ్య, సుంకర రామారావు, మోర్ల అశోక్ కుమార్, వరలక్ష్మి, సత్తార్, పురుషోత్తం, నర్మదా పాల్గొన్నారు.

# భూ భారతిపై 3నుండి సదస్సులు..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి మే3)మండలంలో 3వతేది నుండి 18వ తేది వరకు భూ భారతిపై అన్ని గ్రామ పంచాయతీలలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్ సంపత్ కుమార్, డిప్యూటీతహసీల్దార్ కృష్ణయ్య నేతృత్వంలో రెండు టీమ్‌లుగా ఏర్పడి 3వ తేదిన సింగరేణి, విశ్వనాథపల్లి,గిద్దవారిగూడెం, వెంకిట్యాతండా,4వ తేదిన విశ్వనాధపల్లి,భజ్యాతండా, కోమట్లగూడెం,కొమ్ముగూడెం,5వతేదిన గాదెపాడు, మాణిక్యారం,సూర్యతండా, అప్పాయిగూడెం,6వతేదిన పేరుపల్లి, రావోజీతండా,మొట్లగూడెం,ఎర్రబోడు, 9వ తేదిన గుంపెళ్లగూడెం,కొత్తతండా, చీమలపాడు,నానునగర్‌తండా, 10వతేదిన మాదారం,మంగళితండా, గేటురేలకాయలపల్లి,బోటితండా, 11వ తేదిన కొత్తకమలాపురం, పాతకమలాపురం,జైత్రాంతండా, రేలకాయలపల్లి లలో సదస్సులు నిర్వహిస్తామన్నారు. 12వ తేదిన గేటుకారేపల్లి,గంగారంతండా, పాటిమీదుగుంపు,బాజుమల్లాయిగూడెం, 13వతేదిన దుబ్బతండా,రేగులగూడెం, తొడితలగూడెం,టేకులగూడెం, 16వతేదిన చిన్నమదెంపల్లి, సీతారాంపురం,17న పోలంపల్లి, ఉసిరికాయలపల్లి,18న భాగ్యనగర్‌తండా,గుట్టకిందగుంపు జరపతలపెట్టినట్లు తెలిపారు.రైతులు ఈ సదస్సుల్లో తమ సమస్యలపై దరఖాస్తులు ఇస్తే వాటిని పరిశీలించి చర్యలు చేపట్టటం జరుగుతుందన్నారు.

# కారేపల్లి ఎస్సై రాజారాం ఖమ్మం బదిలీ

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మే 31)కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం బదిలీ అయ్యారు. గతేడాది 2024 ఫిబ్రవరి 19న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడూళ్లబయ్యారం కరకగూడెంలో ఎస్సైగా పని చేసిన రాజారాం బదిలీపై కారేపల్లికి వచ్చారు. కారేపల్లి ఎస్సైగా విధులను చేపట్టిన ఎన్.రాజారాం 15 నెలలుగా కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేశారు.ఆయనను బదిలీపై ఖమ్మంలో వీఆర్‌లో ఉంచారు. కారేపల్లి ఎస్సైగా మహబూబాబాద్ సీసీఎస్ లో పనిచేస్తున్న బైరు గోపి రానున్నారు.దీనికి సంబంధించి జోన్%-%4 భద్రాద్రి డీఐజీ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి.



# తోడిదలగుడెంలో బండారు లక్ష్మికి నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే జిల్లా నాయకులు..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మే31)మండలంలోని తోడితలగూడెం కాంగ్రెస్ నాయకులు బండారు నాగేశ్వరరావు,మోహనరావు మాతృమూర్తి బండారులక్ష్మి ఇటీవల మృతి చెందారు.ఆమె సంస్మరణ కార్యక్రమంలో శనివారం జరిగింది. వైరా ఎమ్మెల్యే నాలుగు రామదాసు నాయ క్ వాళ్ళ దుర్గ ప్రసాద్ మాజీ ఎంపిటిసి పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు.ఈకార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు హాజరై బండారు లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుఅర్పించారు. లక్ష్మి కుమారులను పరామర్శించి సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల నాయకులు జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఫ్రన్ కింగ్ మిషన్ సేవల ప్రారంభం

వైరా టౌన్ (సూర్య న్యూస్):- మే 31



వైరా మున్సిపాలిటీ పరిధిలోని రిజర్వాయర్ కి వేళ్లే సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీపంలో మందడపు రామారావు కన్సల్టెంట్ ఆఫీసులో శనివారం ఫ్రన్ కింగ్ మిషన్ ను సీనియర్ డాక్యుమెంట్ రైటర్ మందడపు రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మందడపు రామారావు మాట్లాడుతు స్పెషల్ స్టాంపులకు బదులుగా ప్రింటింగ్ చేసే మిషన్ ఫ్రన్ కింగ్ క్ మిషన్ అన్నారు. ప్రజలకు ఎప్పుడు ఈ సౌకర్యం అందుబాటులో ఉంటదని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రేచర్ల వెంకటేష్ కొండపల్లి ఉషారాణి సైదులు సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కళాకారుడు బొక్క జయరాజుకు నివాళులర్పించిన లింగాల రవికుమార్

వైరాసూర్యామేజర్ న్యూస్::-



వైరా మండలం కొష్టాల గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు బొక్క జయరాజు మృతి పట్ల బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా లింగాల రవికుమార్ మాట్లాడుతూ హార్మోనిస్టుగా సంగీత విద్వాంసుడుగా జిల్లా రాష్ట్రస్థాయిలో కళాకారుడుగా కళా రంగానికి ఎంతో సేవలు అందించారని కొస్టాల హెడ్మాస్టర్ గా సేవలందించి మృతి చెందిన బొక్క హైమావతి భర్తగా బొక్క జయరాజు కొస్టాల విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని లింగాల రవికుమార్ అన్నారు ప్రముఖ న్యాయవాది పాముల దానయ్య ఉపాధ్యాయులు గుంటి మోహన్ రావు రిటైర్డ్ హెచ్ఎం కొత్త శ్రీనివాసరావు గ్రామ నాయకులు వేముల మోహన్ రావు తదితరులు బొక్క జయరాజుకు నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు

# నిరుపేద విద్యార్థిని కి ఆర్థిక చేయూత అందించిన భూక్య సురేష్



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:** శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ పరిధి లోని లెప్రసి కాలనీ కి చెందిన జుంజుపల్లి.సుందర్ రావు, శారదమ్మ ల కుమార్తె జుంజుపల్లి.పావని మంగలయా తన్ యూనివర్సిటీ పరిధిలోని ఎంవర్సిటీ కాలేజ్ హైదరాబాద్ నందు పారా మెడికల్ కోర్సు అభ్యర్థిస్తూ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని,తనకు చదువుకొని ప్రయోజకురాలు కావాలని ఆశగా ఉందని, కానీ అందుకు తగినటువంటి ఆర్థిక పరిస్థితి బాగోలేక తీవ్ర మనోవేదన కు గురై ఆదుకోవాలని దాతల సహకారం కావాలని వేడుకోగా,తన చదువు కై ఏ ఆటంకం కలగకుంట నా యందు దయ ఉంచి పెద్ద మనసు చేసుకొని దాతల సహాయం అందించాలని కోరగా తక్షణమే స్పందించి తన చదువు కొరకు నేనున్న అంటూ తన వంతు సహాయంగా నిరుపేద విద్యార్థినికి 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు చదువుకొనుటకు తన సహకారం మరియు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి,రాము,టీచర్ వెంకటరమణ, జీవా,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్నమాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ మే 31 :** మండల పరిధి బత్తులపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు బొగ్గుల రామిరెడ్డి మాతృ మూర్తి నాగమ్మ దశ దిన కర్మకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ముఖ్య అతిథిగా శనివారం హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షులు ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ మాజీ జెడ్పిటిసి మేకల కృష్ణ, రాయి సూర్యనారాయణ, జయబాబు రెడ్డి, ఉబ్బన వెంకటరత్నం సిహెచ్ కిరణ్ కుమార్, కొరకొప్పు ప్రసాద్, బీరవెల్లి పురుషోత్తం, మోర్లాల పిచ్చిరెడ్డి, శ్రీరంగం, నాగిరెడ్డి, నల్లగొర్ల ఉపేంద్ర, కళ్యాణ్ కిషోర్, మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్యుమెంట్స్ కాగితాలు పోయినవి

నీలం.వెంకటేశ్వర్లు S/O నీలం. రామయ్య బనిగండ్లపాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా గంపలగూడెం లో గల మా నాన్నగారి యొక్క ఫ్లాట్ వివరాలు ల్యాండ్ సర్వే నెంబర్. 167/18/28/7/87. విస్తీర్ణం496 చ.గజాలు 22/05/2025 న మా నివాసమైన బనిగండ్లపాడు నుండి ఎర్రుపాలెం తాశీల్దార్ కార్యాలయానికి బైక్ పై వెళ్తున్నప్పుడు మా ఫ్లాట్ డాక్యుమెంట్స్ జారిపోయాయి. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నంబర్ ను సంప్రదించండి. సెల్ నెంబర్ 9908705969.

# కరాటేలో ఉచిత శిక్షణ అభినందనీయం

– సిఐ కిరణ్ కుమార్.,– కరాటే శిక్షకుడికి అభినందనలు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** స్థానిక లైన్ బుడోకాన్ కరాటే హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో కరాటే నేషనల్ రేఫరీ పిచ్చయ్య ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కరాటే లో ఉచితంగా వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సత్తుపల్లి సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు.గత నెల రోజులుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉచిత వేసవి కరాటే శిక్షణ జరిగింది. శనివారం శిక్షణ ముగింపు సందర్భంగా పోటీలు నిర్వహించి విజేతలకు కరాటే బెల్టులు, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. పోలీస్ సిఐ కిరణ్ కుమార్ ముఖ్య అతిథి :గా మాట్లాడుతూ...అనేక రంగాలు వ్యాపారాత్మకంగా మారిన నేపథ్య ంలో కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య వేసవిలో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం ప్రశంసనీ యమని పేర్కొన్నారు.విద్యార్థులు సెల్ఫోన్ కు బానిస కాకుండా ఇలాంటి అవకా శాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరో గ్యం మెరుగుపడుతుందని అన్నారు.విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.... సమయపాలన, క్రమశిక్షణ, అంకితభావం గల పిచ్చయ్య ఈ ప్రాంతంలో వందల మందికి కరాటే లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు.ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు దేశ విదేశాలలో ప్రతిభ కనబరిచి సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలు పెంచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు పిచ్చియను ఘనంగా సత్కరించారు.

# నాణ్యమైన విద్యకు చిరునామా ఓం అదిత్య గాయత్రి

## – మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల,చీమలపాడులో ఆత్మీయ సమ్మేళనం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే31)నాణ్యమైన విద్యకు ఓం అదిత్య గాయత్రి స్కూల్ చిరునామాగా నిలుస్తుందని సింగరేణి తాజా మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్ అన్నారు.తిమ్మారావుపేట ఓం అదిత్య గాయత్రి స్కూల్ దశాబ్ద ఉత్సవాల సందర్భంగా శనివారం చీమలపాడులో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గన్న మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ఓంఆదిత్య గాయత్రిలో శిక్షణ పొందిన ఎందరో విద్యార్థులు నవోదయ, సైనిక్, ఏకలవ్య మోడల్ స్కూల్, వివిధ గురుకులాలలో సీట్లు సాధించారన్నారు. పదేండ్ల కాలంలో క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యను అందించిన స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్, ఉపాధ్యాయులను అభినందించారు. ఈసందర్భంగా ఓ అదిత్య గాయత్రి స్కూల్లో శిక్షణ పొంది ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో సీట్లు సాధించిన 30 మంది విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసరి రమేష్,చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్,ఉపాధ్యాయులు ప్రసాద్, హుస్సెన్‌బీ తదితరులు పాల్గొన్నారు.



# డీసీఎం టూవీలర్ డి వ్యక్తికి గాయాలు



**వైరాసూర్యామేజర్ న్యూస్::** ఖమ్మం జిల్లా వైరా మండలం స్టేజి పిన్నపాక గ్రామంలో పెట్రోల్ బంకు సమీపంలో టు వీలర్ నుండి కొట్టిన డీసీఎం వ్యాన్ వ్యక్తికి తీవ్ర గాయాలు ఖమ్మం జిల్లా వైరా మండలం విప్పులమడక గ్రామానికి చెందిన అక్కి శెట్టి కృష్ణారావు 47 అనే వ్యక్తి వైరాలోని హమాలీగా పని చేస్తున్నాడు పనులు ముగించుకొని ఇంటికి వెళ్లే సమయంలో స్టేజి పినపాక సమీపంలో పెట్రోల్ బంకు లో నుంచి బయటికి వస్తున్న సమయంలో తల్లాడ వైపు నుంచి వైరా వస్తున్న డీసీఎం వ్యాను అతివేగంగా ఢీకొనడంతో అక్కిశెట్టి కృష్ణారావు కు తీవ్రగాయాలు సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థానానికి చేరుకొని ఆ వ్యక్తిని అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# దివ్యాస్ వేసవి క్యాంపు విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** దివ్యా స్ అకాడమీ ఆధ్వర్యం లో శనివారం రోజు వేసవి శిబిరం ముగింపు వేడుకను ఘనంగా నిర్వహించటం జరిగింది.గత 5 వారల పాటు జరిగిన ఈ క్యాంపు లో పిల్లలు కమ్యూనికేషన్ స్కిల్స్, అబాకస్ , మెంటల్ మ్యాథ్స్ తో పాటుగా అనేక విషయాల మీద అవగాహన పొంది,తమ భవిష్యత్తుకు కావలసిన నైపుణ్యాలు ప్రాక్టికల్ గా నేర్చు కున్నారు. ముగింపు వేడుకలో దివ్యాస్ అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్ బగ్గినేని దివ్య మట్లాడుతూ,పిల్లలకి వేసవి శిబిరాలు ద్వారా వారి విశ్వాసాన్ని,కాగ్నిటివ్ స్కిల్స్ ని, కొత్త స్నేహాలని ఏర్పరచుకొని సెలవుల నీ చాలా ఆనందంగా గడపగలిగారని చెప్పారు. ఈ వేసవి క్యాంపులో పిల్లలు వాళ్ళు నేర్చుకున్న అంశాల మీద మాట్లాడి చివరగా సర్టిఫికెట్స్ కూడా పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలేపల్లి క్రిష్ణ ప్రసాద్ ,టీచర్ సౌజన్య అకాడమీ పిల్లలు వారి యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలి.....

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**-ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్ మండలాల ఎం.ఎల్.ఎస్. పాయింట్లను తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్ మండలాల ఎం.ఎల్.ఎస్. పాయింట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎం.ఎల్.ఎస్. పాయింట్ల నుంచి రేషన్ షాపులకు, విద్యా సంస్థలకు, అంగన్వాడి కేంద్రాలకు, గురుకులాలకు సకాలంలో బియ్యం సరఫరా పూర్తి చేయాలని, రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డు.సౌజన్య కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**



శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని బారుగూడెం కి చెందిన బొడ్డు.భాస్కర్ సతీమణి బొడ్డు. సౌజన్య (22) శనివారం ఉదయం అనారోగ్య కారణంతో ఖమ్మం లోని ప్రైవేట్ ఆస్పత్రి నందు చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా విషయం తెలుసుకున్న భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు. అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పాండు,బారుగూడెం శాఖ అధ్యక్షులు యాకోబు,కొంపల్లి.మహేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## క్యారమ్స్ కోచింగ్ సెంటర్ ప్రారంభం

**సూర్యప్రతినిది ఖమ్మం**





ఖమ్మం నగరం ఓల్డ్ కిన్నరసాని థియేటర్ సమీపంలో లో కూచిపూడి ఉదయకిరణ్ ఏర్పాటు చేసుకున్న దేవాన్ష్ క్యారమ్స్ కోచింగ్ సెంటర్ క్యాంటీన్ ని ప్రారంభించిన టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యక్రమం లో పాల్గొన్న కార్యవర్గ సభ్యులు శ్రీధర్ సింగ్, తాళ్ళూరి శ్రీకాంత్,భూసా చంద్రశేఖర్,ఎర్రమల్ల శ్రీనివాసరావు ఖమ్మం నగర అధ్యక్షులు ప్రభాకరాచారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం ఉద్దేశించి టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరు బిజీ షెడ్యూల్ లో ఉంటూ మానసిక ప్రశాంతత లేకుండా ఉంటున్నారని వారు ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని పిల్లలకు కూడా మానసిక ప్రశాంతత కోసం క్యారమ్స్ నేర్పించవచ్చని క్యారమ్స్ కోచింగ్ సెంటర్ అందరికీ ఉపయోగపడాలని నిర్వాహకులు మంచిగా కోచింగ్ సెంటర్ ను నిర్వహించుకోవాలని సూచించారు.

# అంగన్వాడీ కట్టారు... ప్రహరీ మరిచారు

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట ఇందిరమ్మ కాలనీలో అంగన్వాడి కేంద్రం నూతన భవన నిర్మాణం జరిగింది. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ లేకపోవడంతో పిల్లలు రోడ్డు మీదకు వచ్చిన ప్రతిసారి సిబ్బంది బయంతో గురవుతున్నారు. అసలే అది ప్రధాన రహదారి ఆపై చిన్నారులు బడి.నిత్యం గర్భిణీలు, బాలింతల రాకతో సందడిగా ఉండే అంగన్వాడి కేంద్రం. అయితే ఈ కేంద్రం ఎదురుగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఏదులపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట ఇందిరమ్మ కాలనీలో అంగన్వాడి కేంద్రం నూతన భావన నిర్మాణం జరిగిన తర్వాత కొద్ది రోజులకు కేంద్రంలో ఐసిడిఎస్ సేవలు ఏకైక అంగన్వాడి కేంద్రం కావడంతో అటు గర్భిణీలు బాలింతలు ఇటు చిన్నారులు పెద్ద మొత్తంలోనే వచ్చే సేవల పొందుతున్నారు. అయితే ఈ అంగన్వాడి కేంద్రం కాలనీ లో ప్రధాన రహదారి అనుకొని ఉండటంతో ఉన్నాయి అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ లేకపోవడంతో పిల్లలు రోడ్డుకు వచ్చి ప్రతిసారి సిబ్బంది భయం దోలనకు గురవుతున్నారు. ఇప్పటికే ఒకటి రెండు సార్లు ద్విచక్ర వాహనాలు తగలడంతో పిల్లలు ప్రమాదానికి గురయ్యారు ఇప్పటికైనా అధికారులు లేదా ఐసిడిఎస్ ఉన్నతాధికారులలో చలవ తీసుకొని అంగన్వాడి కేంద్రానికి ప్రహరీ ఏర్పాటు చేయాలని పిల్లలు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పారదర్శకంగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు....

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**-జూన్ 3 నుంచి జూన్ 20 వరకు మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ**

**-రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





భూ భారతి చట్టం క్రింద ప్రజల నుంచి వచ్చే భూసమస్యల దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి, బోనకల్ మండలాలను పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకొని గ్రామాలలో భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం ప్రకారం వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లాలోని మిగిలిన మండలాల వారిగా కూడా రెవెన్యూ సద స్సులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి మండలానికి తహసి ల్దార్ అధ్యక్షతన ఒక బృందం, నాయబ్ తహసిల్దార్ అధ్యక్షతన మరో బృందం ఏర్పాటు చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహిం చాలని అన్నారు. ప్రతి మండలానికి రెండు బృందాలు ఏర్పాటు చేయాల ని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సుల నిర్వహణ సంబంధించి రిపోర్ట్ సమర్పించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి భూ సమస్య దరఖాస్తుకు సంబంధించి రసీదు అందించాలని అన్నారు. ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని అవసరమైన మేర హెల్ప్ డెస్క్, దరఖాస్తులు స్వీకరించేందుకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్.ఎస్.ఆర్, పి.ఓ.టి, భూ సేకరణ కేసులు, సరిహద్దు వివాదాలు, పార్ట్ బీ కేసులు, అసైన్మెంట్ భూములకు సంబంధించిన వివాదాలు సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక బృం దాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. జూన్ 1 నాటికి ప్రతి మండలంలో అవసరమైన మేర దరఖాస్తులను ప్రింట్ తీసి పెట్టుకోవాలని అన్నారు.

రెవెన్యూ సదస్సుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తును తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలు స్పష్టంగా తెలియజేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారం సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా చట్టం ప్రకారం, నిబంధనల మేరకు పనిచేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, రెవెన్యూ డివిజన్ అధికారులు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రణాళిక పై అవగాహన సదస్సు

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**



ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడి వంద రోజులు అయింది సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆల శ్రీనివాసరెడ్డి శానిటైజేషన్, స్ట్రీట్ లైట్లు, పొడి చెత్త తడి చెత్త కార్మికులు సమస్యల గురించి మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్మికులు శ్రమించి పనిచేయాలని గట్టిగా చెప్పారు. దీనికి కార్మికులకి ఐడెంటి కార్డులు మున్సిపల్ కార్పొరేషన్ నుంచి పనిచేయడానికి కోడవలు, పారలు కొత్తవి మూడో తారీకు నుంచి ఇస్తామని చెప్పారు. రాబోయే వర్షాకాలంలో కూడా వర్షాల్లో కూడా పనిచేయడానికి రైన్ కోట్లు కూడా ఇస్తామని చెప్పారు. వర్షాకాలం వస్తుంది డ్రైనేజీలు నీటుగా క్లీన్ చేయాలి పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. ప్రతి షాపు కూడా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని చెప్పారు ఇందుమూలంగా షాపుకి ఒక షాపు మినిమం 2500 ఉంటుంది దాని తర్వాత స్క్వేర్ ఫీట్ ని బట్టి కూడా కొలత వేసి పెద్దవి అయితే కొంచెం ఎక్కువ ఉంటుంది. మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఏరియా ఇరువైపులో నీటిగా ఉంచాలని ఊరు ఊరు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. రాబోయే వర్షాకాలం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత కార్మికులకు ఉంది. చెత్త బండి ప్రతిరోజూ పొద్దున్నే వచ్చి చెత్తను తీసుకెళ్లి డంపింగ్ యార్డ్ లో వేయాలని చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఒక్కరూ నూతనంగా నిర్మించే ఇళ్లకు పర్మిషన్లు తీసుకొని కట్టించాలని చెప్పారు. ఇంటి పన్ను కూడా ప్రతి ఒకరు కట్టాలని చెప్పారు. బిల్లు కలెక్టర్లు కూడా ప్రతి ఇల్లు కూడా తప్పనిసరిగా ఇంటి పన్ను వసూలు చేయాలని చెప్పారు. ఆ వచ్చే అమౌంట్ తోటి కార్మికులు అందరికీ జీతాలు ఇవ్వాలని చెప్పారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించండి

**-యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు..**

**-టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాత..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్).**

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, విద్యావంతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో బోధిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగుతో పాటు ఇంగ్లీష్ మీడియాలు కూడా బోధనా ఇస్తున్నారని, విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం అందించడంతోపాటు అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. వేల రూపాయలు ఖర్చు చేసి ప్రైవేట్ పాఠశాలకు పంపి నష్టపోవద్దని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో గ్రామాలలో వాహనాలతో తిరుగుతూ గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శులు గంగాధర్ రావు, ఎస్ వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు బి శ్రీను ప్రధాన కార్యదర్శి బి ఈరు, పలు మండలాల అధ్యక్షులు మంగీలాల్ సురేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు వేడుకలు

**-పేదలకు విశిష్ట సేవలు అందించాలి, - ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్. డాక్టర్ కాపామురళీకష్ణ**







**వైరా సూర్య మేజర్ న్యూస్::-**

పేదలకు నిరుపేదలకు విశిష్ట సేవలు అందించాలనిఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ పేర్కొన్నారు వైరా లయన్స్ క్లబ్ 19 సంవత్సం ాలుగా ఎంతో మంది నిరుపేదల కోసం కృషి చేస్తూ జిల్లాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో మన్ననలు పొందుతూ సేవలు అందిస్తుందని అన్నారు . స్థానిక దత్త సాయి కళ్యాణ మండపంలో శనివారం సాయంత్రం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా విచ్చేసి మురళీకృష్ణ మాట్లాడుతూ నిరుపేదలకు సేవలు అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యంగా పెట్టుకుందని తద్వారా ఎంతో మంది దారిద్య దిగున ఉన్న ప్రజలు లయన్స్ సేవలు పొందుతున్నారని అన్నారు అదేవిధంగా లయన్స్ క్లబ్ నిరుపేదల అభివృద్ధి ధ్యేయంగా జిల్లాలో క్లబ్బులు పనిచేస్తున్నాయని అన్నారు 11 నెలల కాలంలో వైరా లయన్స్ క్లబ్ 130 పైగా సేవా కార్యక్రమాలు చేసి జిల్లాలో ముందంజలో ఉందన్నారు ప్రతి ఒక్కరు తన సంపాదనలో కొంత మొత్తాన్ని పేదలకు సేవ చేసేందుకు ఉపయోగించాలి అన్నారు నిరుపేదలకు వృద్ధులకు లయన్స్ క్లబ్ విశిష్ట సేవలు అందిస్తుందని కంటి ఆసుపత్రి ద్వారా అనేక మందికి నిరుపేదలకు రాయితీతో కూడిన ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు అంతేకాకుండా సమాజం అట్టడుగు వర్గాల వారిని గుర్తించి అడక్కుండానే సాయం చేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు వైరా లోని రెండు క్లబ్బులు కూడా సేవలు అందించడంలో సభ్యులు ముందున్నారని అన్నారు నిస్వార్థంగా స్వచ్ఛందంగా చేసే సంస్థ ఏదైనా ఉందంటే ఒక్క లయన్స్ క్లబ్బులు మాత్రమేనని తెలిపారు అనంతరం ఖమ్మం గురుదక్షిణ ఫౌండేషన్ కు చెందిన దావ శ్రావణి చెరుకుపల్లి కల్పన ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్లను వైరాకు చెందిన నాయి బ్రాహ్మణుడు శ్రీకాకుళం శ్రీనివాస్ కు రూ 5000 ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా వారికి అందించారు అనంతరం డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని కేక్ కట్ చేసి సభ్యులందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు జోన్ చైర్మన్ ఎలెక్ట్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు నూకల శ్రీనివాసరావు మాదినేని సునీత వై బుచ్చి రామారావు నూకల ప్రసాదరావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ సభ్యులు ఏపూరి రాజారావు చెరుకూరి శ్రీనివాస్ రావు కట్ల సురేష్ మిట్టపల్లి సత్యంబాబు రాయపూడి వెంకటేష్ కొల్లా రాంబాబు పిచ్చిరెడ్డి సంగిశెట్టి వెంకటేశ్వర్లు గద్దె నీరజ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హెూంగార్డు అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలందించారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

**ఉద్యోగ విరమణ పొందిన వారు**

A.రామకృష్ణ రెడ్డి ASI మధిర రూరల్ PS, D.గోపాల్ రావు ASI ఎర్రుపాలెం పిఎస్, J. రమేష్ ARSI, K. వేంకటేశ్వర్లు (హెూంగార్డు)

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు, AR ACP సుశీల్ సింగ్, RI కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు, హెూంగార్డు ఉపాధ్యక్షులు E వెంకటేశ్వర్లు , ట్రెజరర్ నీరజ, జాయింట్ సెక్రెటరీ డి రామకృష్ణ, సిహెచ్ నాగరాజు,డి. రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న కొరసా రమేష్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఆదివాసి గిరిజన నాయకులు కొరసా రమేష్ కిన్నెరసాని లో జరిగిన కాంగ్రెస్ ఆదివాసి సమావేశంలో పాల్గొన్నారు.మూడు రోజులపాటు జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ నాయకులకు శిక్షణ ఇచ్చారు.అనంతరం తెలంగాణ ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాన్ని కొరసా రమేష్ అందుకుంన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆదివాసి గిరిజన నాయులకు నాయకులకు ఇచ్చిన శిక్షణ ఆకర్షించిందన్నారు .మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో పలు అంశాలను తెలుసుకున్నామని కొరసా రమేష్ తెలిపారు.

# స్వామివారి కల్యాణంలో పాల్గొన్న శివాలయ పాలక మండలి చైర్మన్ దంపతులు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)..**

మండల కేంద్రం లోని ప్రముఖ వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కల్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి సుప్రభాత సేవ, గోత్రనామార్చన, అభిషేకాలు, నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి అమ్మవారికి వెంకటేశ్వరునితో కళ్యాణం జరిపించారు. కళ్యాణం అనంతరం స్వామివారికి వెండి పుష్పార్చన జరిగింది కళ్యాణ మహెూత్సవంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థాన పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు దంపతులు పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. తొలుత వారికి మేనేజర్ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారి శేష వస్త్రాలను అందజేశారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**-ధూమపానానికి దూరంగా ఉందాం:డాక్టర్ వెంకటేశ్వర్లు**




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు ధూమపానానికి దూరంగా ఉండాలని సూచించారు.పొగాకు పీల్చడం వల్ల ఊపిరితిత్తులు దెబ్బతింటాయని పేర్కొన్నారు.ధూమపానం చేయడంతొ శ్వాసకోశ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని,ఒక్కో సమయంలో శ్వాసకోశ సమస్య తీవ్రమై చనిపోయే ప్రమాదం ఉందన్నారు.అందువల్ల ప్రజలు,యువత ధూమపానానికి దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణపై ఖమ్మం మున్సిపల్ కమిషనర్ సమీక్ష

**సూర్య ప్రతినిధి, ఖమ్మం**



ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య డెంగ్యూ వ్యాధిపై సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులతో నిర్వహించిన ఈ సమావేశంలో వర్షాకాలం ప్రారంభంకావడం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు, గత సంవత్సరాల అనుభవాలు ప్రస్తుత ఏడాదిలో అమలు చేయాల్సిన ప్రణాళికలపై చర్చించారుగత సంవత్సరం ఖమ్మం మున్సిపల్ పరిధిలో మొత్తం 69 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ముందస్తు అవగాహన కార్యక్రమాలు, ప్రజలలో చైతన్యం కలిగించడం, హాట్స్పాట్గా గుర్తించిన ప్రాంతాలలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం వంటి వివిధ చర్యల ఫలితంగా గత సంవత్సరం కేసుల సంఖ్య ఒక ముందు సంవత్సరంతో పోల్చితే గణనీయంగా తగ్గినట్లు అధికారులు తెలిపారు. ఈ సంవత్సరంలో కూడా గత అనుభవాల ఆధారంగా మరింత మెరుగైన చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. ముఖ్యంగా:గత సంవత్సరం కేసులు నమోదైన డివిజన్లను "హాట్స్పాట్లు"గా గుర్తించి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. ఆయా ప్రాంతాలలో సకాలంలో క్రిమిసంహారక పిచికారి, ఫాగింగ్, బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ ఉపయోగించడం ఇలాంటివి నిర్వహించాలి. డి-వాటరింగ్, యాంటీ లార్వా చర్యలు తీసుకోవాలి. ఇంటింటికీ వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను డెంగ్యూ పై అప్రమత్తం చేయాలి. డ్రైనేజీలను శుభ్రపరచడం, నీరు నిల్వ లేకుండా చూడడం వంటి పర్యావరణ శుభ్రత చర్యలు చేపట్టాలి. డెంగ్యూ నివారణ కేవలం ఆరోగ్యశాఖ బాధ్యతే కాక, ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. ప్రజల్లో అవగాహన పెంచుతూ, ప్రతిచోటా పారిశుద్ధ్యం కల్పించగలిగితే డెంగ్యూ వ్యాప్తిని అడ్డుకోవచ్చు."అంతేకాకుండా, గత ఏడాది అనుభవాలను దృష్టిలో పెట్టుకుని తక్షణం కార్యాచరణ ప్రణాళిక రూపొందించి తనకు సమర్పిం చాలంటూ సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

# మానవాళి అభివృద్ధికి గొడ్డలిపెట్టు పొగాకు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ సభ్యులు శనివారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ. సొలవేసికు చెందిన ఒక చిన్న మొక్క ద్వారా తయారీ వల్ల పొగ విడుదల అవుతున్నందు వలన దీనికి పొగాకు అనే పేరు వచ్చిందని దీని ఆకుల నుండి సిగిరేట్లు తయారు చేస్తారని, దీన్ని కొన్ని తరాలు తాంబూలాల్లో కూడా ఉపయోగిస్తున్నారని క్రీస్తు పూర్వం 1400 ఏళ్ల నాడే పూర్వీకులు ఎంతగానో అభిమానించే వారని, కానీ అది మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని గ్రహించ లేదన్నారు. ఇప్పుడు ఆ పొగాకు ప్రాణాంతకంగా తయారైందని అన్నారు. పౌర సమాజం పొగాకును వ్యతిరేకాస్తుందని తెలియజేస్తూ ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు 8 అడుగుల బాహుబలి సిగరేట్ ను తయారుచేసి పొగాకు ద్వారా ఉత్పత్తియ్యే పదార్థాలను వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు. పెద్ద సంఖ్యలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ సభ్యులు యువత నడక సాదకులు, మహిళలు కలిసి సిగరేట్ బొమ్మపై సంతకాలు చేసి పొగాకును వ్యతిరేకాస్తున్నట్లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ సభ్యులు ఇకనుంచి మేము మా కుటుంబం సభ్యులు, స్నేహితులు, బంధువులు ఎవరేమికాని పొగాకు పదార్ధాలకు దూరంగా ఉంటామని ప్రమాణం చేశారు. ప్రమాణం చేయడమే కాకుండా పొగాకు మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. సగటున దేశంలో కరోనా లాంటి మహమ్మారి వల్ల మరణించింది తక్కువే కానీ, పొగాకు వల్ల అనేక రోగాలు ఎదుర్కొంటు సుమారు 10 లక్షల మంది కుటుంబాలు రోడ్డున పడుతున్నారని, ప్రభుత్వాలు వెంటనే పొగాకు ఉత్పత్తులు నిషేదించాలని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో రాకం శ్యామ్ బాబు,విజయ్ కుమార్, వెంకట్, సుదర్శన్, మంద వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శ్రీనివాస్, మాధవి,రమా, భాగ్య,రాజ్యలక్ష్మి, సబిత, తదితరులు పాల్గొన్నారు.

# రాలిపోతున్న ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలి..

**-తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య**

**-తెలంగాణ ఉద్యమకారుడు మోదుగు ఆశీర్వాదంకు ఘన నివాళి**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మోదుగు ఆశీర్వాదం శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య శనివారం తల్లాడ మండలం పరిధి లోని పినపాక గ్రామానికి వెళ్లి ఆశీర్వాదం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతోమంది తమ ప్రాణాలను పణంగా పెట్టారని, మోదుగు ఆశీర్వాదం లాంటి అనేకమంది ఉద్యమక ారులు తమ కుటుంబాలను వదిలేసి మరి రాష్ట్రం కోసం ఉద్యమించారని అన్నారు. అలాంటి ఆశీ ర్వాదం అనారోగ్యం కారణంగా చనిపోవడం చాలా బాధాకరం అని, ఉద్యమకారులకు అనారోగ్య సమస్య వస్తె పట్టించుకునే నాధుడు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం అయినా స్పందించి రాష్ట్ర సాధనకు పోరాడి అన్ని కోల్పోయిన కుటు ంబాలను ఆదుకోవాలి డిమాండ్ చేశారు. ఆశీర్వాదం కుటుంబ సభ్యు లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. నివాళులర్పించిన వారిలో వడిత్యా రాజేష్ నాయక్, మోదుగు సూర్య కిరణ్, ఫకృద్దీన్, అంబాల రామారావు, సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్తో పాడి గేదె మృతి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని చెరువుమాధారం గ్రామంలో విద్యుత్ షాక్తో పాడి గేదె మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నెలకుర్తి శేఖర్రెడ్డి అనే రైతు కు చెందిన పాడి గేదె రోజు మాదిరిగానే పొలాల వైపు శనివారం మేతకు తీసుకెళ్లారు. పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు చెందిన వైర్ ప్రమాదవశాత్తు పాడి గేదె కు తలగటంతో గేదె అక్కడిక్కడే మృతి చెందింది. గేదె దాదాపు రూ. 70 వేల కు పైగా ఉంటుందని బాధిత రైతు పేర్కొన్నారు. ప్రభుత్వం విచారించి న్యాయం చేయాలని రైతు కోరారు.

# అత్యంత వైభవంగా ముగిసిన ప్రతిష్ట మహొూత్సవం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని రాయగూడెం గ్రామంలో నాభిశిల బొడ్రాయి పున ప్రతిష్ట మహొూత్సవం అత్యంత వైభవంగా ముగిసింది. గత నెల 29, 30,31తేది లలో ప్రతిష్ట మహొూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం ముగింపు సందర్భంగా బొడ్రాయి కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల వద్ద హొూమం ను నిర్వహించారు. ప్రతిష్టను తిలకించేందుకు బంధువులు,స్నేహితులు, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ను నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్,మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పతానాపు నాగయ్య. గ్రామ పెద్దలు బోయిన వేణు, నంబూరి సత్యనారాయణ, తీగ రమణయ్య,బోయిన నరసింహారావు, వెన్నబోయిన శ్రీను. డేగల రోశయ్య,బోయిన బలరాం, నంబూరు. నరేష్,గొడుగు చంద్రయ్య,తీగ వెంకట్రామయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి:- తహశీల్దార్ వైరా

**వైరా టౌన్(సూర్య న్యూస్):- మే31**

భూభారతి చట్టం 2025 అమల్లో భాగంగా జూన్ నెల 3 నుంచి 18 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల నందు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తారని శనివారం మండల తహసిల్దార్ కె.వి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ యజమానులు రైతులు తమ భూమి రికార్డులు యందు ఏమైనా తప్పులు ఉన్న లేదా అర్హత ఉండి రెవిన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా మరి యే ఇతర భూ సమస్యలున్న ఈనెల మూడవ తేదీ నుంచి నిర్వహించే రెవెన్యూ సదస్సులో రైతుల సమస్యల పరిష్కారం కోసం మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**షెడ్యూల్ ప్రకారం గ్రామాల వారీగా గ్రామ సదస్సులు నిర్వహించే తేదీలు**

03.06.2025, గన్నవరం, స్నానాల లక్ష్మీపురం, 04.06.2024 ముసలిమడుగు, గోవిందపురం,05.06.2025 స్టేజి పినపాక, పూసలపాడు, ఖానాపురం. 06.06.2025 కేజీ సిరిపురం, కొండ కోడిమ, 09.06.2025 పుణ్యపురం, రెబ్బవరం. 10.06.2025 నారపునేనిపల్లి గొల్లపూడి. 11.06.2025 విప్పలమడక పాలడుగు12.06.2025 లింగన్నపాలెం, వల్లపురం 13.06.2025 గరికపాడు,అష్ణ గుర్తి,మేడిబండ., 16.06.2025 దాచాపురం గొల్లెనపహాడ్ ,17.06.2025 బ్రాహ్మణపల్లి తాటిపూడి 18.06.2025 కష్టాల, సోమవరం.

## జననేత మందకృష్ణ మాదిగ వరంగల్ సభకు బయలుదేరిన

### -ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకుల బృందం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మాదిగల ముద్దుబిడ్డ మహా జననేత మందకృష్ణ మాదిగ ఢిల్లీలోని రాష్ట్రపతి ప్రధానమంత్రి ముఖ్య నాయకుల మధ్య పద్మశ్రీ అవార్డు అందుకొని వరంగల్ చేరుకుంటున్న సందర్భంగా వరంగల్లోని కాళోజి స్టేడియంలో జరుగుతున్న ముఖ్య నాయకుల సమావేశ కి హాజరవుతున్న జననేత మందకృష్ణ మాదిగ సమావేశానికి హాజరవుతున్న ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పొట్టపెంజర బాలస్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తోళ్ల వెంకన్న మాదిగ,ఎమ్మార్ సీనియర్ నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తోళ్ల సురేష్ మాదిగ,నేలకొండపల్లి టౌన్ అధ్యక్షులు గుండెపొంగు శ్రీకాంత్ మాదిగ, ములుగురి విశ్వాస్ మాదిగ,పైనంపల్లి గ్రామ అధ్యక్షులు కుక్కల సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ టూ టౌన్ ప్రధాన కార్యదర్శిగా మాధవ్ గౌడ్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



బిజెపి ఖమ్మం టూ టౌన్ ప్రధాన కార్యదర్శిగా రుద్ర గాని మాధవ్ గౌడ్ ని జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరావు నియమించినట్లు శనివారం తెలిపారు. సుదీర్ఘకాలంగా బిజెపి లో పనిచేస్తున్న తనకు బిజెపి రెండో పట్టణ ప్రధాన కార్య దర్శిగా అవకాశం కల్పించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. టూ టౌన్ లో బిజెపి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కేంద్ర పథకాలను ప్రజల వద్దకు చర్యల కృషి చేసానన్నారు. తనపై నమ్మకంతో తనకు పదవి రావడానికి కృషి చేసిన బిజెపి రాష్ట్ర కమిటీ జిల్లా నాయకత్వానికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత ఆయుర్వేద చుక్కల మందు పంపిణీ

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**




ప్రతి(27)రోజులకొక సారి వచ్చే పుష్యమీ నక్షత్రం రోజున 1-16సం" వయసు గల పిల్లలకు ఖమ్మం నగరం లోని రామభద్ర ఆయుర్వేద మూలికా యోగ పీఠం వారిచే ,ఆయుర్వేద పారంపర్య వైద్యులు రామ డుగు వీరభద్రాచార్య ఆధ్వర్యంలో ఆయు ర్వేద ఇమ్మ్యూనిటి "స్వర్ణ బిందుప్రాశన" ఆయుర్వేద చుక్కల మందు ఉచితంగా పంపిణీ చేశారు ."బాలానాం స్వర్ణ ప్రాశన గుణాః"అని ఆర్యోక్తి..పిల్లల తల్లిదండ్రులలో స్వర్ణబిందుప్రాశన పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మందబుద్ధి పిల్లలకు వారి తల్లిదండ్రులు ఈ ఉచిత వితరణ ను పిల్లలకు తరచుగా వచ్చే జలుబు,దగ్గు,జ్వరము,వాంతులు,విరేచనాలు వంటి వ్యాధులు ఈ స్వర్ణబిందుప్రాశన వేశాక చాలావరకు నివారించబడి,పిల్లలు మానసికంగానూ శారీరకంగానూ ఎదుగుదలలు వృద్ధిచెందుతున్నట్లు పిల్లల తల్లిదండ్రులు తమ సంతోషాన్నీ, వ్యక్తం చేయడం విశేషం. చిన్నపిల్లలకు దృఢమైన ఆరోగ్యాన్ని అందించేందుకు ఈ చుక్కల మందు ఎంతో దోహద పడటం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆయుర్వేద పారంపర్య వైద్యులు రామడుగు వీరభద్రాచార్య ఆధ్వర్యంలో చేస్తున్న పలు కార్యక్రమాలకు ఇప్పటికే ఇంటర్నేషనల్ స్థాయిలో ఆయనకు అవార్డులు రావడం అభినందనీయం. ఖమ్మం నగరంలోని వీడివోస్ కాలేజీకి చెందిన వీరభద్ర చారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తుంది.

## రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

### - యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**




ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (TUCI) రాష్ట్ర ప్రథమ మహాసభ జూన్ 21 22 తేదీలో నిజామాబాదు లో జరుగుతున్నాయి ఈ సభలను జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్య దర్శి జి రామయ్య అన్నారు. శనివారం స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న అధ్యక్షత న జిల్లా కమిటీ సమావేశం జరిగింది . దీనిలో జి రామయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు కార్మికుల శ్రమను గుర్తిస్తూ, వారికి పనికి తగ్గ వేతనం, సమాజంలో గౌరవం ఇస్తున్నాయి. కానీ మనదేశంలో కార్మికుల శ్రమకు గుర్తింపు లేకపోగా అడుగడుగునా అవమానాలే. శ్రమకు తగ్గ ఫలితం అటుంచి, కనీస వేతనాల ఊసు కూడా లేదు. ముఖ్యంగా గత 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు మరింత దిగజారాయి. బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నది . ఈ విధానాలకు వ్యతిరేకంగా జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సత్తుపల్లి సింగరేణిలో పనిచేస్తున్న ఓబి కాంట్రాక్ట్ కార్మికుల పెరిగిన ధరల తర్వాత వారి వేతనాలు పెంచాలని వారి పనికి భద్రత కల్పించాలని వారి డిమాండ్ చేశారు . సింగరేణి సంస్థకు లాభాలే తప్ప కార్మికుల భద్రత గురించి పట్టించుకోవటం లేదని వారు విమర్శించారు కావున సింగరేణిలో దాదాపు 30000 మంది వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఐ పవర్ వేతనాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు . పెట్రోల్, డీజిల్ గ్యాస్, ఉప్పు పప్పులు, మంచి నూనె వంటి నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెరుగుతుంటే కార్మికుల వేతనాలు మాత్రం సరిగా పోవడం వల్ల కొనుగోలు శక్తి పడిపోతుందని వారు ఆరోపించారు . కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకోలేదు,పైగా వున్న ఉద్యోగాలను తొలగిస్తున్నది. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నది. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రతను దూరం చేస్తున్నది. కార్మికుల హక్కులను అడుగడుగునా కాలరాస్తున్నది. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించివేస్తున్నది. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన చట్టాలు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నది. అందులో భాగంగానే దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తెచ్చి అమలు చేయాలని చూస్తున్నది. కార్మికుల 8 గంటల పని విధానం రద్దుచేసి, 12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చి, కార్మికులతో వెట్టిచాకిరి చేయించే కుట్రలు చేస్తున్నది. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యదేచ్ఛగా అమలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత కేసీఆర్ ప్రభుత్వం, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటు ఇటుగా కేంద్ర ప్రభుత్వ వైఖరినే అవలంబిస్తున్నాయి. కార్మికుల శ్రేయస్సును పట్టించుకోవడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత ప్రధానంగా కార్మికవర్గం పైనే ఉన్నది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో, ముఖ్యంగా మన జిల్లాలో మున్సిపల్, గ్రామపంచాయతీ కేజీబీవీ, మోడల్ స్కూల్, మిషన్ భగీరథ, భవన నిర్మాణ, ఆటో %ద% మోటార్ వర్కర్స్, హమాలీ మరియు ఇతర రంగాలు కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం, వేతనాల పెంపు, ఉద్యోగ ఆరోగ్య భద్రత కోసం కార్మిక వర్గం రాజీలేని పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టి యు స జిల్లా ఉపాధ్యక్షులు సి వై పుల్లయ్య డి శ్రీనివాసరావు . జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్ బి రామదాస్ జిల్లా కోశాధికారి శరత్ జిల్లా నాయకులు ఎస్కే లాల్ మియా ములకలపల్లి లక్ష్మీనారాయణ ,కే పుల్లారావు, పెరబోయిన వెంక న్న, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన కళలకు ఎప్పుడూ ఆదరణే

### : ఖమ్మం ఏఎంసీ చైర్మన్ యర్రగర్ల

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**




సమాజంలో ప్రాచీన కళలకు ఎప్పుడూ ఆదరణే ఉంటుంది అని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగరంలో గల కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో గల ఏసీ హాల్ లో ఖమ్మం నటరాజ నృత్యానికేతన్ వార్షికోత్సవ వేడుకలో భాగంగా వేసవి కాలం శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం కన్యక పరమేశ్వరి దేవాలయం చైర్మన్ మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు పాల్గొని ప్రసంగించారు. నాట్యం అనేది శరీర కదలికలను వ్యక్త పరిచే ఒక కళారూపం అని తెలిపారు. ఇది సంగీతం లయ, కదలికల ద్వారా ఒక కథను చెబుతుంది అని తెలిపారు. ఒక భావాన్ని సృష్టిస్తుంది. నాట్యం వివిధ రకాలైన నృత్యాలు, నృత్తాలు, నాట్యాలను కలిగి ఉంటుంది అని తెలిపారు. ఇవి సాంప్రదాయం, సంస్కృతి, వ్యక్తి గత శైలి ద్వారా వర్గీకరించ బడతాయి అని, నాట్యం రకాలు నృత్యం శరీర కదలికలు ద్వారా భావాలను వ్యక్తీకరించడం, ఇది లయ బద్ధమైన సంగీతం కదలికల ద్వారా భావాలను వ్యక్తం చేస్తుంది అని తెలిపారు. నృత్యం అంటే లయ బద్ధమైన కదలికను కలిగి ఉండటం ఇది నృత్యం కంటే ఎక్కువ సాంకేతికతను కలిగి ఉంటుంది అని చెప్పారు. నాట్యం, నాటకం కథను చెప్పడానికి శరీర కదలికలను ఉపయోగించడం ఇది ఒక నిర్దిష్టమైన కథను చెప్పడానికి భావాన్ని సృష్టించడానికి కదలికలను ఉపయోగిస్తుంది అని హనుమంతరావు వివరించారు. డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదాబాబు మాట్లాడుతూ భారతీయ నాట్యం ఇది దక్షిణ భారతదేశానికి చెందిన శాస్త్రీయ నృత్యం అని తెలిపారు. ఇది సంస్కృతి మతం మోటాలజీ ను ప్రతి బింబిస్తుంది అని చెప్పారు. కూచిపూడి ఇది తెలుగు జాతికి చెందిన శాస్త్రీయ నృత్యం అని తెలిపారు. ఇది లయబద్ధమైన కదలికలు భంగిమల ద్వారా భాషాలను వ్యక్తి కరించడానికి ఉపయోగించ బడుతుంది అని తెలిపారు. అనంతరం అతిథులచే నాట్యం కళా శిక్షణ పొందిన చిన్నారులకు మెమోంటో, షీల్డ్, సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నటరాజ నృత్యానికేతన్ వ్యవస్థాపకులు గురువు ఎస్ మాధవరావు, సీనియర్ జర్నలిస్ట్ మాధవరావు యెగినాటి, ప్రముఖ వైద్యులు శోభా దేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనకవల్లి, కాంగ్రెస్ జిల్లా నాయకులు రెంటాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన భరత నాట్యం, కటక్, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.

# దళిత విద్యార్థులు బాత్ రూములు కడగాలని కించపర్చిన గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణిని వెంటనే సస్పెండ్ చేయాలి

## -కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):-**
దళిత విద్యార్థిని విద్యార్థులు బాత్రూములు కడగాలని, తరగతి గదులు హాస్టల్ రూములు శుభ్రం చేసుకోవాలని దళిత విద్యార్థులను కించపరుస్తూ మాట్లాడిన గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణిని తక్షణమే సస్పెండ్ చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణిని వెంటనే మార్చాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణి దళితుల్ని అవమానపరిచిన తీరు చాలా అబ్య%శీ% తరకరమన్నారు.దళిత పిల్లలు వారు ఏమైనా రాజ సింహాసనం నుంచి వచ్చారా? వారేమైనా రాజులా అన్నట్టు వెటకారంగా మాట్లాడిన సెక్రటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలని మండిపడ్డారు. అలుగు వర్షిని తమ ఆఫీసు బాత్రూం లను వారే కడుక్కుంటున్నారా? ఆఫీసు రూములను వారే ఊడ్చుకుంటున్నారా? సెలవివ్వాలన్నారు. ఒక ఐఏఎస్ అధికారి విద్యార్థిలోకాన్ని అవమానించడం శోచనీయమన్నారు. దేశంలో వేల సంవత్సరాల నుంచి అన్నిరకాల అవమానాలకు బాధలను భరిస్తున్న దళిత విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదిగే వారిని సైతం అవమానిస్తూనే ఉంటారా?అని ప్రశ్నించారు. ఈ అవమానాలతో వారి చదువులు ఎలా సాగాలి తక్షణమే అలుగు వర్షిని తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలన్నారు. గురుకులాల సెక్రటరీ బాధ్యతలు నుంచి ఆమెను తక్షణమే తప్పించాలనీ ఈ విషయంపై తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలన్నారు. అలుగు వర్షిణి మొత్తం దళిత సమాజానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ రాజ్యాంగం వల్ల ఈరోజు అట్టడుగు బడుగు బలహీన వర్గాలు చదువులు, ఆటలు, ఉద్యోగాల్లో రాణిస్తుంటేఅది చూసి ఓర్వలేక ఒక ఐఏఎస్ అధికారి అలుగు వర్షిణి ప్రవర్తన యావత్ దళిత సమాజాన్ని అవమానపరిచే విధంగా ఉందన్నారు.గురుకులాలకు వచ్చే పిల్లలు ఏమైనా రాజభవనం నుండి వస్తున్నారా? ఏమైనా సింహాసనం నుండి వస్తున్నారా? వారు వచ్చేది పూరి గుడిసెల నుంచే కాబట్టి వారు వచ్చి వారి పనులు వారు చేసుకొని చదువుకోవాలనిఅవమానించడం తగదన్నారు. ఇలాంటి అవమానకరమైన మాటలు మాట్లాడే సెక్రెటరీ మా గురుకులాలకు అవసరం లేదని వెంటనే ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. ఎందుకంటే రాబోయే రోజుల్లో ఇంకా ఆమె దళితుల పట్ల దళిత విద్యార్థి విద్యార్థినీ, విద్యార్థుల పట్ల ఎలాంటి పనులు చేపిస్తాదో కూడా ఆమె ఉద్దేశం అర్థం అవుతుందన్నారు. ఇప్పటికైనా మంత్రివర్గంలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్, ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, నేతలు వివేక్ వెంకటస్వామి లాంటి వారు చొరవ తీసుకుని ఆమెను సస్పెండ్ చేయించి గురుకులాలను కాపాడి దళిత విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు.ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణి వింత ప్రవర్తన యావత్ దళిత విద్యార్థుల భవిష్యత్ కు నష్టం జరుగుతుందన్నారు. ఆమెని వెంటనే గురుకుల బాధ్యతల నుంచి తొలగించి దళిత బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎందుకంటే ఇలాంటి అధికారుల వల్ల విద్యార్థిని, విద్యార్థులు చదవలేక, అటు అవమానాలు భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఇలాంటి అధికారులను వెంటనే ప్రభుత్వం సస్పెండ్ చేసి గురుకులాలకు న్యాయం చేయాలని, తను ఒక ఆఫీసర్ గా ఉండి కూడా అన్ని అనుభవిస్తూ రాజ భోగాలు అనుభవిస్తూ దళితుల పట్ల వివక్ష పూరితంగా మాట్లాడటం సబబు కాదన్నారు. ఇలాంటి అధికారి గురుకులాలకు సెక్రటరీగా ఉండరాదని, ఆమెను వెంటనే సస్పెండ్ చేసి ప్రభుత్వం తెలంగాణ గురుకులాలను కాపాడాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కూడా ఉద్యమాల్ని ఉధృతం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కీర్తిశేషులు సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ , అన్నదానం





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
హీరో కృష్ణ 83వ జయంతి సందర్భంగా సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన ఆధ్వర్యంలో దాసరి ఫౌండేషన్ శ్రీ దుర్గాభవాని వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి కేక్ కట్ చేశారు . ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు , ఖమ్మం నగర అధ్యక్షులు మునగాల బాలు మాట్లాడుతూ సాహసానికి మారుపేరు , సంచలనానికి ఇంటిపేరు , మానవత్వానికి మరో పేరు అయిన సూపర్ స్టార్ కృష్ణ ఎంతోమంది అభిమానించే నటుడుగా పేరు ప్రఖ్యాతులు గాయించి అభిమాన గుండెలో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని కొనియాడారు . అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు పెరుమాళ్ళపల్లి వీరబాబు , జిల్లా సహాయ కార్యదర్శి జి.సుధాకర్ , యాసం శివ , నంద్యాల నరసింహారావు , మునగాల ఉదయ , శ్రీనివాస్ , పిట్టల కృష్ సాయి , సునీల్ , సంతోష్ , పులిపాటి సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ ని కలిసిన దళిత సంఘాల నాయకులు కొరిపల్లి శ్రీనివాస్


## -దళితవాడలను గ్రామపంచాయతీలు గా ఏర్పాటు చేయాలని

## -తెలంగాణ మాదిగ హక్కుల దండోరా డిమాండ్.



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
దళిత వాడలను గ్రామ పంచాయతీలుగా గుర్తించాలనిట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ని దళిత మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి పూలబోకే ఇచ్చి వినతి పత్రం అందించారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన దళిత వాడలను గుర్తించి 400 నుండి 500 ఉన్న దళితవాడలో నివసిస్తున్న ప్రజలకు ప్రత్యేక గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయాలని షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు బొమ్మెర శ్రీనివాస్ తో కలిసి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి దళితవాడలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసింది ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 400 నుండి 500 వరకు నివసిస్తున్న దళితవాడల ప్రజలను గుర్తించి గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మాకు రావలసిన ఎస్సి సబ్ ప్లాన్ నిధులు మాకు కేటాయించాలని మా నిధులు దుర్వినియోగం కాకుండా మా నిధులు మా దళిత వాడల అభివృద్ధికిఉపయోగపడే లా చొరవ చూపాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపత్, దేవరకొండ కిరణ్ ఎనగందుల శ్రీనివాస్ రామ్ దాసు దేవిడ్ రాజు రాములు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
మండల పరిధిలోని రావినూతల గ్రామంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ పొదిలి వెంకన్న శనివారం తెలిపారు. రావినూతల గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నామని పట్టుబడిన వారి నుంచి రూ. 3,100 ల నగదు, పేకముక్కలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో ఎక్కడైనా పేకాట స్థావరాలు కొనసాగితే తమకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు 2.10 లక్షల మంది ఎంపిక : మంత్రి పొంగులేటి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేశారు.ఈస్కీం కింద ఇప్పటి వరకు 2.10 లక్షల మంది ఎంపికైనట్లు తెలిపారు. వచ్చే నెల 10లోగా మిగతా లబ్దిదారుల లిస్ట్ సిద్ధమవుతుందన్నారు. 'పైలెట్ ప్రాజెక్టులో 42వేల ఇండ్లు మంజూరు చేయగా.. 24 వేలు ప్రారంభమయ్యాయి. వీటిని ర్మాణానికి రూ. 130 కోట్లు చెల్లించాం. పారదర్శ కంగా అర్హుల ఎంపిక చేస్తున్నం. ప్రతిపక్ష ఎమ్మె ల్యేలకు 40 % పేర్లు ఇవ్వనున్నాం. కేటీఆర్ లిస్ట్ ఇవ్వలేదు.. అధికారులనే ఎంపిక చేయమన్నారు. స్లమ్లో మిగతా 60 శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి. ఐటీడీఏ పరిధిలో చెంచులకు 9,200 ఇండ్లు మంజూరు చేశాం. హైదరాబాద్లోని 16 నాలుగంతస్తుల భవనాలు కడుతాం. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మహబూ నగర్, నల్గొండ జిల్లాల్లోనూ ఇదే తరహాలో నిర్మిస్తం' అని పొంగులేటి తెలిపారు.

